Bhavani Publication Trust https://prajatheerpudaily.com

# ప్రజాతీర్పు

The people's Verdict

తెలుగు జాతీయ దినపత్రిక

ఉమ్మడి కరీంనగర్ జిల్లా

గురువారం, 30 ఏప్రిల్, 2026 పేజీలు 4:



## కరీంనగర్ పోస్టల్ ఎస్పీగా
# సైదిరెడ్డి బాధ్యతల స్వీకరణ

ప్రజాతీర్పు, కరీంనగర్, ఏప్రిల్ 29.

కరీంనగర్ డివిజన్ పోస్టల్ సూప రింటెండెంట్ గా కె.సైదిరెడ్డి బాధ్యతలు స్వీక రించారు. మూడురోజుల క్రితం జరిగిన సాధారణ బదిలీల్లో కరీంనగర్ సూప రింటెండెంట్ గా పనిచేస్తున్న కె.శివాజీ హన్మ కొండ డివిజన్ కు బదిలీ కాగా, ఆయన స్థానంలో సైదిరెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు సైదిరెడ్డి కరీంనగర్ పోస్టల్ ఎస్పీగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పోస్టల్ అధికారులు, సిబ్బంది, వివిధ యూనియన్ల నాయకులు నూతన పోస్టల్ ఎస్పీ సైదిరెడ్డికి పుష్పగుచ్చాలను అందించి స్వాగతం పలికారు

## ఇందిరమ్మ ఇళ్లతో
# పేదల సొంతింటి కల సాకారం

ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్



ప్రజాతీర్పు,రాయికల్,

మండలంలోని అయోధ్య గ్రామంతో పాటు రాయికల్ పట్టణంలో ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా హాజరైన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, లబ్ధిదారులకు శు భాకాంక్షలు తెలియజేసి చీరలను కానుకగా అందజేశారు. అయోధ్య గ్రామానికి చెందిన పల్లి సంజన-అంజయ్య దంపతులు, రాయికల్ పట్టణ 3వ వార్డుకు చెందిన సాథర్ల రత్నమ్మకు తెలంగాణ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద మంజూరైన గృహాలను ఎమ్మెల్యే ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామ గ్రామాన పండగ వాతావరణంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు కొనసాగుతున్నాయని తెలిపారు. జగిత్యాల నియోజకవర్గానికి ఇప్పటికే 3,500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యాయని, అదనంగా మరో 2 వేల ఇళ్ల మంజూరుకు కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. జగిత్యాల పట్టణంలో 4,500 డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణం చేపట్టామని, నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో కనీసం 20 ఇళ్లకు తగ్గకుండా నిర్మాణాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు.



## హత్య కేసులో నలుగురికి
# జీవిత ఖైదు
## సిరిసిల్ల జిల్లా కోర్టు కీలక తీర్పు

ప్రజాతీర్పు,ముస్తాబాద్

ముస్తాబాద్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన హత్య కేసులో నలుగురు నిందితులకు సిరిసిల్ల జిల్లా ప్రధాన న్యాయమూర్తి నీరజ గారు బుధవారం కీలక తీర్పు వెలువరించారు. నిందితులైన నలుగురికి యావజ్జీవ కారాగార శిక్ష (జీవిత ఖైదు) విధించడంతో పాటు ఒక్కొక్కరికి రూ.6,000 జరిమానా కూడా విధించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే మాట్లాడుతూ, నేరం చేసిన వారు ఎవరూ శిక్ష నుంచి తప్పించుకోలేరని, శిక్షల ద్వారానే సమాజంలో మార్పు సాధ్యమని తెలిపారు.నిందితులకు శిక్ష పడేలా కృషి చేసిన పోలీస్ అధికారులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, కోర్టు సిబ్బందిని ఆయన అభినందించారు.

**కేసు వివరాలు:**

ముస్తాబాద్ మండలం బద్నకల్ గ్రామానికి చెందిన కస్తూరి రాంరెడ్డి, కస్తూరి కరుణాకర్ రెడ్డి మధ్య వ్యవసాయ భూమి సరి హద్దుల విషయంలో కొంతకాలంగా వివాదాలు కొనసాగుతున్నాయి. ఈ కక్షను మనసులో పెట్టుకున్న రాంరెడ్డి, తన కుటుంబ సభ్యులతో కలిసి కరుణాకర్ రెడ్డిని హత్య చేయాలని కుట్ర పన్నాడు.పథకం ప్రకారం 27 డిసెంబర్ 2020న కరుణాకర్ రెడ్డి తన పొలంలో పని చేస్తుండగా, కస్తూరి రాంరెడ్డి, అతని భార్య మంజుల, కుమారులు వెంకటేశ్, మహేష్ కలిసి గొడ్డలితో దాడి చేసి, కట్టెలతో కొట్టి హత్య చేశారు. మృతుడి సోదరి పద్మా ఫిర్యాదు మేరకు ముస్తాబాద్ పోలీసులు కేసు నమోదు చేసి నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.అప్పటి సిరిసిల్ల రూరల్ సీఐ ఉపేందర్ కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేయగా, అదనపు ఎస్పీ చంద్రయ్య పర్యవేక్షణలో సీఐ మొగిలి, కోర్టు మానిటరింగ్ ఎస్సై రవీంద్ర నాయుడు ఆధ్వర్యంలో పోలీసులు 14 మంది సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టారు .ప్రాసిక్యూషన్ తరఫున పబ్లిక్ ప్రాసిక్యూటర్ పెంట శ్రీనివాస్ వాదనలు విని పించారు.శాస్త్రీయ ఆధారాలు, సాక్ష్యాలను పరిశీలించిన న్యాయమూర్తి నిందితులపై నేరం రుజువైందని నిర్ధారించి ఏ1 నుంచి ఏ4 వరకు నలుగురికి జీవిత ఖైదు శిక్ష విధించారు.ఈ కేసులో నిందితులకు శిక్ష పడేలా కృషి చేసిన అదనపు ఎస్పీ చంద్రయ్య, పీపీలు పెంట శ్రీనివాస్, అశ్విన్, అప్పటి సీఐలు సర్వర్, ఉపేందర్, మొగిలి, సిఎంఎస్ ఎస్సై రవీందర్ నాయుడు, కోర్టు కానిస్టేబుళ్లు నవీన్, రాజేందర్, దేవేందర్, ప్రస్తుత సీఐ నాగేశ్వరరావు, ఎస్సై గణేష్‌లను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

## పదవ తరగతి ఫలితాలలో జాబితపూర్ ప్రభుత్వ పాఠశాలలో 100 శాతం ఉత్తీర్ణత

ప్రజాతీర్పు, జగిత్యాల,



జగిత్యాల జిల్లా రూరల్ మండలం జాబితపూర్ గ్రామం లోని జిల్లా పరిషత్ పాఠశాల లో బుదవారం రోజున వెలువడిన పదవ తరగతి పరీక్ష పలితాల్లో 100%పాస్ అయ్యారు అని పాఠశాల ప్రధానోపాధ్యాయులు జన్మంచి శేషచలపతి తెలిపారు ప్రైవేట్ పాఠశాలకు దీటుగా గత మూడు సంవత్సరాలు నుండి మా ప్రభుత్వ పాఠశాలలో చదివిన ప్రతి విద్యార్థి పాస్ అవుతున్నారు అని అన్నారు ఈ విద్య సంవత్సరంలో 20 విద్యార్థులు పరీక్ష కు హాజరు అవగా 20 మంది పాస్ అయ్యారు అని ఆత్మచరణ్ తెలిపారు మా పాఠశాలలో విద్యార్థుల కు బట్టి పెట్టె విధానం కాకుండా వారికి అర్థం అయ్యే విధంగా చెప్పి వారిని పరీక్షలకు పంపి విజయాన్ని సాదించాము అని తెలిపారు ఈ విజయానికి సహకరించిన విద్యార్థిని విద్యార్థులకు ఇంటివద్ద ప్రోత్సాహించిన తల్లిదండ్రులకు పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ధన్యవాదాలు తెలిపారు వీరు మునుముందు ఉన్నత శిఖరాలు చేరుకోవాలని కోరుకున్నారు

## ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశంలో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ విప్



ప్రజాతీర్పు,వేములవాడ,

వేములవాడ రూరల్ మండలంజయవరం,మల్లారం,హనుమాజీపేట ,బాలరాజు పల్లి గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా లబ్దిదారులకు నూతన వస్త్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి ఉందని తెలిపారు.. అర్హులైన ప్రతి కుటుంబానికి గృహ వసతి కల్పించాలనే లక్ష్యంతో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తున్నామని పేర్కొన్నారు.ఈ పథకం ద్వారా అనేక మంది నిరాశ్రయులకు సొంత ఇల్లు నిర్మాణం చేసుకోవడం ఆనందకరమని ఆయన అన్నారు

## పది ఫలితాలలో కాకతీయ విద్యార్థుల ప్రభంజనం

ప్రజాతీర్పు, జమ్మికుంట,



జమ్మికుంట పట్టణంలోని కాకతీయ విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు పదవ తరగతి ఫలితాలలో విజయభేరి మోగించారు.జమ్మికుంట పట్టణంలోని కాక తీయ విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు పదవ తరగతి పరీక్ష ఫలితాలలో రాష్ట్రస్థాయి మార్కులు సాధించి విజయభేరి మోగించారు. పాఠశాలకు చెందిన చింతల అనిరుద్ 600 మార్కులకు గాను 592 మార్కులు సాధించి జిల్లా టాపర్గా నిలువగా, శ్రీ చందన 589 మార్కులు, హఫ్సాకైనా 587 మార్కులు, శ్రీనిత 585 మార్కులు, సాత్విక్ 583 మార్కులు, బిందు హాసిని 582 మార్కులు, విశాల్వర్ధన్ రెడ్డి 581 మార్కులు, అభినయ 581 మార్కులు సాధించారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను పాఠశాల చైర్మన్ సుధాకర్ రావు పుష్పగుచ్చాల తో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఎస్ఎస్సి ఫలితాలలో రాష్ట్రస్థాయి మార్కులు సాధించడం ఆనవాయితీగా వస్తుందని ఈ సంవత్సరం కూడా తమ పాఠశాలలో చదివిన విద్యార్థులు 592 మార్కులు సాధించడం అభినందనీయమని పేర్కొన్నారు. అత్యధిక మార్కులు రావడానికి కృషి చేసిన పాఠశాల ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

### చిగురుమామిడి లో అత్యుత్తమ ఫలితాలు సాధించిన

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు

ప్రజాతీర్పు, చిగురుమామిడి

చిగురుమామిడి మండలంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన పదవ తరగతి ఫలితాలలో చిగురుమామిడి మండలం 295 విద్యార్థులకు కాను 292 విద్యార్థులు పాస్ అయ్యారు.మండలంలో పాస్ శాతం 99 శాతం అదేవిదంగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించినట్లు మండల విద్యాధికారి సిహెచ్. జయప్రద తెలిపారు. మండలంలోని ఇందుర్తి, రేకొండ,చిగురుమామిడి బొమ్మనపల్లి,నవాబుపేట, ముల్కనూర్, ముదిమాణిక్యం గ్రామాలలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదివిన విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. అలాగే సుందరగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులు 95శాతం, రామంచ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 90శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. అంతేకాకుండా చిగురుమామిడి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయంలో 100శాతం, అలాగే ముల్కనూర్ తెలంగాణ మోడల్ స్కూల్ లో 99 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. మోడల్ స్కూల్ కు చెందిన అశ్వంత్ రెడ్డి 600 మార్కులకు గాను 562 మార్కులు, ఇందుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన మెహబి 543 మార్కులు సాధించినట్లు తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు మండల విద్యాధికారి శుభాకాంక్షలు తెలిపారు.

# వరి పంటలకు సాగునీరు అందించాలని వినతి

ప్రజాతీర్పు, చిగురుమామిడి



చిగురుమామిడి మండలంలో సాగునీరు అందక పంటలు ఎండి పోతు న్నందున సాగునీరు అంది ంచాలని,వరద కాలువ నిర్మాణ పనులు, శాశ్వత మర మ్మత్తులు (స్ట్రక్చర్స్ చేయాలనితిమ్మాపూర్ మండలంలో వరద కాలువ అస్తవ్యస్తంగా ఉండడం వల్ల సాగునీరు సాఫీగా వెళ్లడం లేదని శ్రీరాం సాగర్ వరద కాలువ చీఫ్ ఇంజనీర్ కార్యాలయంలో సంబంధిత అధికారికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంక టరెడ్డి సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్, సిపిఐ బృందం వినతి పత్రం అంద జేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు,మాజీ జెడ్పీటీసీ అందె స్వామి,సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పొనగంటి కేదారి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నాగెల్లి లక్ష్మారెడ్డి,బోయిని అశోక్,గూడెం లక్ష్మి, బోయిని తిరుపతి, టేకుమల్ల సమ్మయ్య, న్యాలపట్ల రాజు, జిల్లా కౌన్సిల్ సభ్యులు అందె చిన్న స్వామి,బూడిద సదాశివ ఉన్నారు.

# మరింత వేగిరంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు

**విజన్ ఆంధ్ర మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి**

ప్రజాతీర్పు,మానకొండూర్ ,



ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను మరింత వేగిరంగా పూర్తి చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుందని మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ చెప్పారు. మానకొండూర్ మండలం కొండపలకల గ్రామంలో బొంగోని కవిత-కృష్ణ, బొల్లం ఉమ-శ్రీనివాస్ దంపతులు నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాలకు బుధవారం ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పొందిన లబ్ధిదారులు సకాలంలో నిర్మాణాలు పూర్తి చేసుకోవాల్సి ఉంటుందన్నారు. ఇళ్ల నిర్మాణాలు మరింత వేగిరంగా పూర్తి చేసేలా ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. గూడు లేని నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇంటి పథకం సొంతింటి కలను సాకారం చేస్తున్నదని, అందుకే ఈ పథకానికి విశేష ఆదరణ లభిస్తున్నదని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ పథకం అమలుపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నదని ఆయన చెప్పారు. అంతేకాకుండా ఇళ్ల నిర్మాణాలకు సంబంధించిన సమస్యలు సత్వరం పరిష్కరించడం, దశల వారీ బిల్లుల చెల్లింపుల్లో జాప్యాన్ని నివారించడం వంటి తదితర సమస్యలతోపాటు రెవెన్యూశాఖకు సంబంధించిన పలు అంశాలపై గురువారం హైదరాబాద్ లో ఉమ్మడి కరీంనగర్ జిల్లాస్థాయి సమావేశం జరుగుతుందని, ఈ సమావేశంలో ఉమ్మడి జిల్లా ఇంచార్జీ మంత్రి, ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు,ఎమ్మెల్యేలు, ఆయా జిల్లాల కలెక్టర్లు తదితరులు పాల్గొంటారని డాక్టర్ కవ్వంపల్లి వివరించారు.ఈ సమావేశంలో తీసుకునే నిర్ణయాలు లబ్ధిదారులకు మేలు చేకూర్చేవిధంగా ఉంటాయనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మానకొండూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, కొండపలకల సర్పంచ్ మాడ లక్ష్మి-తిరుపతిరెడ్డి, పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు రాములు గౌడ్, పార్టీ నాయకులు తోట శ్రీనివాస్, గడ్డం మార్కండేయ,నాగరాజు, బండి సంపత్, బండి వీరయ్య, పింగిళి రవీందర్ రెడ్డి, కొండ్ర సురేష్, ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు

# యూరియా శాతం తగ్గించి వాడుకోవాలి



## కులమేదైనా హిందువులంతా ఐక్యంగా ఉండాలి సనాతన ధర్మాన్ని కాపాడుకోవాలి

ప్రజాతీర్పు,కరీంనగర్

కులమేదైనా హిందువులందరూ ఒకటి గా, ఐక్యంగా ఉండాలని ఆరోగ్య భారతి (తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక ) క్షేత్ర సంఘటనా కార్యదర్శి అమ్మినేని కుమారస్వామి పిలుపునిచ్చారు. కరీంనగర్లోని గణేష్ నగర్ బైపాస్ రోడ్ లో గణేష్ నగర్ బస్తి హిందూ సమ్మేళన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో వేల, లక్షల సంవత్సరాల చరిత్ర కలిగిన సనాతన ధర్మాన్ని కాపాడుకోవాలన్న హిందువులందరూ కులాలకు అతీతంగా ఐక్యం ఉండాలన్నారు. వేద పండితులు, బ్రహ్మశ్రీ పురాణం మహేశ్వర శర్మ మాట్లాడుతూ హిందూ ధర్మాన్ని, సాంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షించుకోవాలన్నారు. పిల్లలకు విద్యతో పాటు పురాణాలు , రామాయణం, మహాభారతం, భగవతగీతా గ్రంథాలను , నైతిక విలువలను బోధించాలని చెప్పారు . మహిళా వక్త కామారపు మంజుల కుటుంబం లో మహిళలు, బాలికలు మన సాంప్రదాయాలను పాటించాలని కోరారు. లవ్ జిహాద్ బారిన పడకుండా యువతులను రక్షించుకోవాలని, అన్య మతస్తుల నుండి తలెత్తే ప్రమాదాల నుండి హిందువులను రక్షించుకోవడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలనీ కోరారు. ఈ సమ్మేళనం లో గణేశనగర్, హనుమాన్ నగర్, తిరుమల నగర్, బాలాజీ నగర్, దోబి వాడ, ఎన్జీవో స్ కాలనీ నుండీ దాదాపుగా మూడు వేల మంది ప్రజలు పాల్గొన్నారు. గణేష్ నగర్ బస్తి హిందూ సమ్మేళనం అధ్యక్షులు పొన్నం మల్లయ్య గౌడ్, కార్యదర్శి హన్మాండ్ల రాజిరెడ్డి, కార్పొరేటర్ లు కొలిపాక రమ్యశ్రీ, నలువాలా పుష్పలత తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పారిశుధ్య కార్మికులు 28 మందిని సన్మానించారు.

## ముగిసిన శ్రీ సూర్య దేవాలయం అష్టమ బ్రహోత్సవాలు



ప్రజాతీర్పు, జగిత్యాల,

జగిత్యాల పట్టణంలోని చింతకుంట సమీపంలో కోలువై ఉన్న శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయమ జగిత్యాలలో అష్టమ బ్రహ్మోత్సవములు 2026 ఏప్రిల్ 29 బుధవారం చివరి రోజున ఉదయం 5 గంటలకు సుప్రభాత సేవ, 9.30 ని.లకు స్నపన తిరుమంజనం, అవభృత స్నానం, 11 గ. లకు ఆరోగ్య హోమము, పూర్ణాహుతి, బ్ఋత్విక్ సన్మానం, మహ దాశీ ర్వచ నము,మద్యాహన్నం 12 గం లకు అన్న ప్రసాద వితరణ చేశారు అలాగే సాయంత్రం 6గం. లకు ఊం జల్ సేవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమాలు అన్ని ఆలయ అర్చకులు శ్రీ రామానుజ ఆచార్య ప్రణయ్ కుమార్, నరేష్ , శ్రీ హరి పర్యవేక్షణలో నిర్వహించారుఈ కార్యక్రమములలో దేవాలయ ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్. డాక్టర్.వడ్లగట్ట రాజన్న, అధ్యక్షులు ముత్యాల రామలింగారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ వొడ్నాల శ్రీనివాస్ లత, మేనేజింగ్ ట్రస్టీ గట్టు రాజేందర్, ప్రధాన కార్యదర్శి వడ్ల గట్ట శంకర్, కోశాధికారి వడ్లగట్ట స్వాతి- గోపి, సహాయ కార్యదర్షి భారతాల రాజసాగర్ గీత, వడ్ల కొండ శ్రీనివాస్ -అర్చన, భూమేష్ దంపతులు,గుండేటి ధనుంజయ, డి ఆర్. రాజగోపాల్, ఆడెపు శ్రీనివాస్, చెన్నూరి శ్రీధర్, సింహాద్రి, తాటిపల్లి ప్రవీణ్ కుమార్,అన్నపూర్ణ, సంధ్య తదితరులు పాల్గొన్నారు.



ప్రజాతీర్పు, మల్లాపూర్ 29:

వ్యవసాయ పరిశోధనా స్థానం పొలాస శాస్త్రవేత్తలు బుధవారం మల్లాపూర్ మండలంలోని మల్లాపూర్ క్లస్టర్ గ్రామాలలో అవగాహన కార్యక్రమం రైతు వేదికలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మల్లాపూర్ గ్రామ సర్పంచ్ చిట్యాల లక్ష్మణ్, వేంపల్లి గ్రామ సర్పంచ్ రాజేందర్ హాజరయ్యారు. కార్యక్రమంలో ముందుగా శాస్త్రవేత్త డా. మధు బిందు మాట్లాడుతూ.. రైతుముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం ద్వారా రైతులు వారి సందేహాలను నివృత్తి చేసుకోడానికి ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వ విద్యాలయం కల్పించిన ఒక మంచి అవకాశం అని, దీనిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఇందులో భాగంగా యూరియా , రసాయినాల వినియోగం తగ్గించుకుంటూ, సరైన పంట మార్పిడి, నీటి యాజమాన్యం, సేంద్రియ సాగు పద్ధతులను అవలంబించాలని కోరారు. జిల్లాలో రైతులు అధికంగా వరిని సాగు చేస్తున్నారు కాబట్టి వారు పంటకు ముందు పచ్చి రొట్ట ఎరువులు వేస్కొని, యూరియాని సిఫార్సు ప్రకారం తక్కువ మోతాదుల్లో ఎక్కువ దఫాల్లో వేస్కుంటూ, ఆరుతడి పద్ధతిలో నీరు పెడుతూ, కాలి బాటలు ఏర్పాటు మరియు సమగ్ర సస్య రక్షణ పద్ధతులను పాటిస్తే, పంట ఖర్చు తక్కువై, నేల సారవంతతపై ప్రభావం పడదు అని తెలిపారు. మల్లాపూర్ గ్రామ సర్పంచ్ చిట్యాల లక్ష్మణ్ మాట్లాడుతూ.. రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమంలో మార్కెటింగ్, ఎంఎస్పి అంశాల గురించి కూడా కొంత అవగాహన ఏర్పరిస్తే బాగుంటుంది అని పేర్కొన్నారు. వేంపల్లి గ్రామ సర్పంచ్ రాజేందర్ మాట్లాడుతూ క్రాప్ క్యాలెండర్ ప్రతి పంటకి క్రాప్ క్యాలెండర్ వారి మార్కెటింగ్ సదుపాయాల గూర్చి అవగాహన కల్పిస్తే బాగుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు మాట్లాడుతూ రైతులు అధికారులు, శాస్త్రవేత్తలతో పంటలకు సంబంధించిన వివిధ సబ్సిడీ వివరాలను అడిగి తెలుసుకున్నారు .ప్రస్తుతం ఉన్న సమస్యల గురించి మాట్లాడి వాటి యొక్క పరిష్కారాలను అడిగి తెలుసుకున్నారు. హార్టికల్చరల్ అధికారి, శ్రీనివాస్ రైతులకు ఆయిల్ పాం సాగుకు కావలసిన వివిధ ఇన్ పుట్లకు ప్రభుత్వం అందిస్తున్న రాయితీలను గూర్చి రైతులకు తెలిపారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తరణా అధికారులు గజానంద్, వంశీ, వినీత సంధ్య, విద్యార్థులు కావ్యశ్రీ, రచన అనికేత్ ఉప సర్పంచ్ సోమరెడ్డి, పూంద్ర లక్ష్మా రెడ్డి,కళ్లెం మహిపాల్ రెడ్డి, కొప్పెల కృష్ణా రెడ్డి, అనిల్ రెడ్డి,వార్డు సభ్యులు షబ్బీర్, ముత్యాల గంగా రాజం, ముష్కరి రమేష్,క్యాతం మల్లారెడ్డి, కొప్పెల శేఖర్, సామాజిక కార్యకర్త ఏనుగు వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## నాంపల్లి శివారులో ఘోర ప్రమాదం లారీ, బైక్ ఢీకొని వ్యక్తి దుర్మరణం..

ప్రజాతీర్పు, వేములవాడ




వేములవాడ మున్సిపల్ పరిధిలో నాంపల్లి గ్రామంలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. కరీంనగర్ - సిరిసిల్ల ప్రధాన రహదారిపై వేగంగా వచ్చిన లారీ, బైక్ను బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బైక్పై ప్రయాణిస్తున్న వ్యక్తి తీవ్ర గాయాలపాలై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు బోయినిపల్లి మండలం విలాసాగర్ గ్రామానికి చెందిన వ్యక్తిగా పోలీసులు గుర్తించారు. ఉదయం పూటే ఈ విషాద ఘటన జరగడంతో స్థానికంగా విషాద ఛాయలు అలుముకున్నాయి. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని ట్రాఫిక్ను క్రమబద్ధీకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి గల పూర్తి కారణాలపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

## 10వ తగరగతిలో 100% ఉత్తీర్ణతతో మండలం అగ్రస్థానం

ప్రజాతీర్పు, మల్లాపూర్ 29:

బుధవారం ప్రకటించిన పదవ తరగతి ఫలితాలలో మల్లాపూర్ మండలం 100% ఉతీర్ణత సాధించినట్లు మండల విద్యాధికారి దామోదర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మండల వ్యాప్తంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 436 విద్యార్థులు పరీక్ష రాయగా 100% ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. మండలంలో విద్యారంగంలో అగ్రగ్రామిగా నిలిచిందని ఇందుకు అహర్షలు కృషీ చేసిన విద్యార్థులకు,వారి తల్లిదండ్రులకు , ఉపాధ్యాయులకు ,ప్రధానోపాధ్యాయులకు, మంచి ప్రణాళిక తో ప్రోత్సహించిన జిల్లా విద్యాధికారి రాముగా, జిల్లా పాలనాధికారి సత్యప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు.



## జగిత్యాల లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శిగా జ్యోతి లక్ష్మణ్ ఎన్నిక

ప్రజాతీర్పు, జగిత్యాల

జగిత్యాల జిల్లా లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శిగా మున్సిపల్ మాజీ చైర్మన్ లయన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ ఎన్నిక కావడం సందర్భంగా అభినందనలు వెల్లు వెత్తు తున్నాయి. సమాజ సేవలో సుదీర్ఘ అనుభవం కలిగిన ఆమె ఈ బాధ్యతలు చేపట్టడం క్లబ్ కార్యకలాపాలకు కొత్త దిశను తీసుకువస్తుందని పలువురు పేర్కొన్నారు. ప్రజలకు చేరువగా సేవా కార్యక్రమాలను మరింత విస్తరించగల సామర్థ్యం ఆమెకు ఉందని తెలిపారు. ఈ సందర్భంగా వివిధ వర్గాల ప్రతినిధులు, నాయకులు ఆమెకు శు భాకాంక్షలు తెలియజేస్తూ, జిల్లా వ్యాప్తంగా సేవా కార్యక్రమాలను మరింత ప్రభావవంతంగా అమలు చేస్తారని నమ్మకం వ్యక్తం చేశారు.

## రాయికల్ మండలంలో ఎస్ఎస్‌సి ఫలితాల సంబురం

-- ప్రభుత్వ, ప్రైవేట్ విద్యార్థుల సత్తా

ప్రజాతీర్పు,రాయికల్,

మండలంలో ఎస్ఎస్‌సి--2026 ఫలితాలు ఘన విజయాన్ని నమోదు చేశాయి. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తూ మండలానికి మంచి పేరు తీసుకువచ్చారు. ఉత్తీర్ణత శాతం పరంగా, టాప్ మార్కుల సాధనలోనూ విద్యార్థులు సత్తా చాటారు.ప్రభుత్వ పాఠశాలలలో మొత్తం 491 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా, 486 మంది ఉత్తీర్ణులై 98.98 శాతం ఫలితాన్ని నమోదు చేశారు. వీరిలో అబ్బాయిలు 98.48 శాతం, అమ్మాయిలు 99.56 శాతం ఉత్తీర్ణత సాధించడం విశేషం. మండలంలోని 22 ప్రభుత్వ హైస్కూళ్లలో 17 పాఠశాలలు వందశాతం ఫలితాలు సాధించి ఆదర్శంగా నిలిచాయి.ప్రభుత్వ పాఠశాలల టాపర్లలో ఇటిక్యాల మోడల్ స్కూల్‌కు చెందిన కొతపల్లి భావన 569 మార్కులతో ప్రథమ స్థానంలో నిలవగా, భూపతిపూర్ జెడ్పిహెచ్ఎస్‌కు చెందిన ఎన్. సంజనా, ఆయేషా మహీన్‌లు 568 మార్కులతో ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకున్నారు.ప్రైవేట్ పాఠశాలలలో కూడా విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు. ప్రగతి హైస్కూల్‌కు చెందిన చిలుక సహస్ర 575 మార్కులతో మండల టాపర్‌గా నిలవగా, అల్లకొండ సాయిరాం 572 మార్కులు, బిట్ల శ్రావ్య 571 మార్కులు సాధించారు. అలాగే సాయి అగస్త్యన్, కె. అశ్విత్ తేజలు 571 మార్కులతో ప్రతిభ చాటారు.విద్యార్థుల ఈ ఘన విజయంపై ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. కృషి, పట్టుదల, నాణ్యమైన బోధనతోనే ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు పేర్కొన్నారు. రాయికల్ మండల విద్యార్థుల ప్రతిభ మరోసారి వెలుగులోకి రావడం పట్ల స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు

## మైతాపూర్‌లో రక్తదాన శిబిరం



ప్రజాతీర్పు,రాయికల్,

మండలంలోని మైతాపూర్ గ్రామంలో బుధవారం ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) జగిత్యాల శాఖతో పాటు మైతాపూర్ గ్రామ యువత ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ నీలారపు శ్రీనివాస్, ఐఎంఏ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆకుతోట శ్రీనివాసరెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా డాక్టర్ నీలారపు శ్రీనివాస్ మాట్లాడుతూ రక్తదానం అనేది మనిషి చేయగలిగే అత్యంత గొప్ప సేవ అని పేర్కొన్నారు. ఒక్క యూనిట్ రక్తం ద్వారా ప్రమాదాల్లో గాయపడినవారు, శస్త్రచికిత్సలు పొందుతున్నవారు, ప్రసూతి స్త్రీలు, చిన్నారులు వంటి అనేక మంది ప్రాణాలను కాపాడవచ్చని తెలిపారు. సమాజంలో ప్రతి ఒక్కరూ రక్తదానంపై అవగాహన పెంచుకుని ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఈ శిబిరంలో గ్రామానికి చెందిన 35 మంది యువకులు, గ్రామస్థులు స్వచ్ఛందంగా రక్తదానం చేసి సేవాభావాన్ని చాటుకున్నారు. కార్యక్రమంలో జగిత్యాల జనరల్ హాస్పిటల్ ఇన్‌చార్జి సూపరింటెండెంట్ డాక్టర్ విజయ్, గ్రామ సర్పంచ్ తలారి నాగమణి రాజేష్, వార్డ్ సభ్యులు బత్తిని శ్రీనివాస్ పరమేష్, కొల్లవేణు నేమిళ్ల స్వామి రెడ్డి, బూస గంగమల్లయ్య, అనుమల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.రక్తదాన శిబిర నిర్వహణలో దొంగ జితేందర్, సద్ది మహిపాల్ రెడ్డి, మోత్కూరి శ్రీనివాస్, రాజనాల మధు, అమరేందర్, శివనితి గంగారెడ్డి కీలక పాత్ర పోషించగా, గ్రామ యువత ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

# ఇందిరమ్మ ఇళ్లతో పేదల సొంతింటి కల సాకారం

**ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్**



ప్రజాతీర్పు,రాయికల్,

మండలంలోని అయోధ్య గ్రామంతో పాటు రాయికల్ పట్టణంలో ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా హాజరైన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియజేసి చీరలను కానుకగా అందజేశారు. అయోధ్య గ్రామానికి చెందిన పల్లి సంజన–అంజయ్య దంపతులు, రాయికల్ పట్టణ 3వ వార్డుకు చెందిన సాథర్ల రత్నమ్మకు తెలంగాణ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద మంజూరైన గృహాలను ఎమ్మెల్యే ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామ గ్రామాన పండగ వాతావరణంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు కొనసాగుతున్నాయని తెలిపారు. జగిత్యాల నియోజకవర్గానికి ఇప్పటికే 3,500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యాయని, అదనంగా మరో 2 వేల ఇళ్ల మంజూరుకు కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. జగిత్యాల పట్టణంలో 4,500 డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణం చేపట్టామని, నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో కనీసం 20 ఇళ్లకు తగ్గకుండా నిర్మాణాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని, గత ప్రభుత్వ సంక్షేమ పథకాలతో పాటు నూతన పథకాలను కూడా ప్రజలకు చేరవేస్తున్నామని అన్నారు. రైతు భరోసా రెండో విడత సాయం కూడా అందజేసినట్లు గుర్తు చేశారు. ప్రజాప్రతినిధులు ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి ఫలాలు ప్రజలకు చేరేలా కృషి చేయాలని సూచించారు.రాజకీయాలు ఎన్నికల వరకే పరిమితమని, అభివృద్ధి మాత్రం నిరంతర ప్రక్రియ అని పేర్కొన్న ఎమ్మెల్యే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో పేద, మధ్యతరగతి ప్రజల సొంతింటి కల సాకారం అవుతోందని అన్నారు. జగిత్యాల నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ కాటిపల్లి గంగారెడ్డి, మున్సిపల్ చైర్మన్ కట్కం రవి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవీందర్రావు, సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# పత్తి మార్కెట్ యార్డులో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం

## ప్రారంభించిన మార్కెట్ చైర్మన్ పుల్లూరి స్వప్న

**దళారుల దందాకు చెక్ , రైతులకు న్యాయం జరిగే కొత్త దారి!**



ప్రజాతీర్పు, జమ్మికుంట ( ఏప్రిల్ 29).

కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ పత్తి మార్కెట్ యార్డులో రైతుల ప్రయోజనాలను కాపాడే దిశగా కీలక అడుగు పడింది. మార్కెట్ చైర్మన్ పుల్లూరి స్వప్న ఆధ్వర్యంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం కావడం రైతుల్లో ఆశలను రెట్టింపు చేసింది.ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ ఘాటుగా స్పందిస్తూ, “ఇప్పటి వరకు దళారుల చేతిలో రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఇకపై ఆ పరిస్థితి ఉండదు. ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర రైతులకు నేరుగా అందేలా మార్కెట్ వ్యవస్థను బలోపేతం చేస్తున్నాం” అని స్పష్టం చేశారు.రైతులు తమ పంటను దళారులకు అమ్మి నష్టపోవడం మానుకుని, నేరుగా మార్కెట్ యార్డుకు తీసుకువచ్చి అమ్ముకోవాలని చైర్మన్ పిలుపునిచ్చారు. మధ్యవర్తుల మోసాలకు బలి కాకుండా, పారదర్శక వ్యవస్థలో తమ పంటను విక్రయిస్తే రైతులకు సరైన ధర లభిస్తుందని వివరించారు.మార్కెట్ యార్డులో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రం ద్వారా రైతులకు తక్షణ చెల్లింపులు, సరైన తూకం, పారదర్శక విధానం అమలు చేస్తామని తెలిపారు. రైతుల కష్టానికి తగిన గౌరవం ఇవ్వడం ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.ఇకపై మార్కెట్‌లో ఎలాంటి అక్రమాలు, అవినీతి, దళారుల దౌర్జన్యాలను సహించబోమని హెచ్చరించారు. రైతుల హక్కులను కాపాడేందుకు కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి డైరెక్టర్లు శ్రీపతి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి సదానందం పాష రాజేశ్వరరావు కందాల తిరుపతి హమాలి సంఘం అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వరరావు సెంటర్ ఇన్చార్జి ఎగిత అశోక్ అర్థిదారులు, ఖరీదారులు, గుమస్తాలు, హమాలీలు, రైతులు మరియు ఇతర సిబ్బంది పెద్ద ఈ సంఖ్యలో పాల్గొన్నారు. రైతులకు మద్దతుగా ఈ కేంద్రం కీలక పాత్ర పోషించనుందని

# మిత్రుని కుటుంబానికి స్నేహితుల ఆర్థిక సాయం

**పోతుగల్ గ్రామంలో 2001-2002 బ్యాచ్ మానవతా కార్యక్రమం**



ప్రజాతీర్పు,ముస్తాబాద్

రాజన్న సిరిసిల్ల జిల్లా, ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామానికి చెందిన 2001–2002 పదవ తరగతి బ్యాచ్ మిత్రులు తమ మిత్రుడు దాని నర్సింలు కుటుంబానికి అండగా నిలిచారు. దాని నర్సింలు గత 20 రోజుల క్రితం అనారోగ్య సమస్యలతో మరణించగా, ఆయన కుటుంబానికి సాయం అందించేందుకు స్నేహితులు ముందుకు వచ్చారు.ఈ క్రమంలో, మిత్రులు అందరూ కలిసి రూ.40,000లను ఈరోజు కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా మృతుని కుటుంబానికి ధైర్యం చెప్పి, భవిష్యత్తులో కూడా అవసరమైతే అండగా ఉంటామని హామీ ఇచ్చారు.మిత్రులు మాట్లాడుతూ, తమ బ్యాచ్‌కు చెందిన ఎవరికైనా ఎలాంటి ఆపద వచ్చినా అందరూ కలిసి సహాయం చేసేందుకు సిద్ధంగా ఉంటామని తెలిపారు.స్నేహితుల మధ్య ఐక్యత, సహకారం ఎల్లప్పుడూ కొనసాగుతుందని చెప్పారు. గ్రామంలో ఈ కార్యక్రమం మానవతా దృక్పథానికి నిదర్శనంగా నిలిచింది. స్థానికులు కూడా స్నేహితుల ఈ సహాయక చర్యను ప్రశంసిస్తూ, ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత మందికి ఆదర్శంగా నిలుస్తాయని అభిప్రాయం వ్యక్తం చేశారు